నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం
23-12-2023
పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## చిన్న శ్రీను ఎమ్మెల్యేగా

# పోటీ ఎక్కడ..?

### ఎచ్చెర్ల..? శృంగవరపుకోట..నా?



(గొర్లె సూరిబాబు)

**విజయనగరం బ్యూరో డిసెంబర్ 22,మేజర్ న్యూస్** :విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అలియాస్( చిన్న శ్రీను )రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ఇంకా మూడు నెలలు సమయం ఉండడం, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి దాదాపు సగం మంది ఎమ్మెల్యే లను మార్పు చేస్తారనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యే లను ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి టిక్కెట్లు రావని చెప్పేసారు. దింతో విజయనగరం జిల్లాలో ఎచ్చెర్ల, శృంగవరపుకోట, రాజాం నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చుతారనే ప్రచారం జరుగుతోంది. ఈ ఎమ్మెల్యే లకు రానున్న ఎన్నికల్లో టిక్కెట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను కు ఈ సారి ఎమ్మెల్యే టిక్కెట్ ఖాయమనే ప్రచారం జరుగుతోంది. మజ్జి శ్రీనివాసరావు 2006నుంచి జిల్లాలోప్రస్తుత మంత్రి బొత్స సత్యనారాయణ మంత్రిగా పని చేసే సమయంలో చీపురుపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త గా పని చేశారు. ఏడాది కాలం లోనే జిల్లా స్థాయిలో చక్రం తిప్పే స్థాయికి ఎదిగారు. రాష్ట్ర స్థాయిలో మంత్రి బొత్స సత్యనారాయణ రాజకీయ వ్యవహారాలు చూస్తే జిల్లా లో మజ్జి శ్రీనివాసరావు జిల్లా రాజకీయాలను చక్క దిద్దే వారు. దింతో జిల్లాలో మజ్జి శ్రీనివాసరావు పేరు మార్మోగింది. జిల్లా పార్టీ లో ఎక్కడ విభేదాలు ఉన్న మజ్జి శ్రీనివాసరావు చక్క దిద్దే వారు. దింతో వై ఎస్. ఆర్. పార్టీ లో జిల్లా అధ్యక్షులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా మజ్జి శ్రీనివాసరావు కు జిల్లా రాజకీయాల వ్యవహారాలు సమన్వయ కర్తగా నియమితులయ్యారు. జిల్లా రాజకీయాలను శాసించే మజ్జి శ్రీనివాసరావుకు జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో పట్టు సాధించారు. ఎచ్చెర్ల, ఎస్. కోట, బొబ్బిలి, చీపురుపల్లి నియోజకవర్గల్లో మజ్జి శ్రీనివాసరావు మంచి పట్టు ఉంది. మంత్రి బొత్ససత్యనారాయణ చీపురుపల్లి నియోజకవర్గం లో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రజల్లో వ్యతిరేకత ఉన్న ఎచ్చెర్ల, శృంగవరపుకోట ఎమ్మెల్యే ల స్థానంలో మజ్జి శ్రీనివాసరావు ను పోటీకి దింపే ఆలోచనమిగతా 2లో

# విశాఖలో కరోనా కలకలం..!



### మధురవాడ, మాధవధార, దసపల్లా హిల్స్‌లో ఒక్కో కేసు-క్రిస్మస్...న్యూ ఇయర్, సంక్రాంతి వేడుకలంటూ అంటించుకోవద్దు-జన సందోహాలకు దూరంగా ఉండాలంటున్న వైద్యాధికారులు
### స్క్రీనింగ్ కేంద్రాల ఏర్పాటు దిశగా వైద్య ఆరోగ్య శాఖ అడుగులు

**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్** :సుదీర్ఘ విరామం తర్వాత విశాఖ మహా నగరంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించింది. ఇన్నేళ్లు నగరానికి దూరంగా ఉన్న ఈ కరోనా ఆనవాళ్లు ఇప్పుడు మళ్లీ దర్శనమిస్తున్నాయి. విశాఖలో మళ్ళీ కరోనా ప్రవేశించిందా... అంటే అధికారిక వర్గాలు అవుననే అంటున్నాయి. ఇందుకు తాజాగా నమోదవుతున్న కేసులే ఉదాహరణలుగా చెబుతున్నారు. మధురవాడ వాంబే కాలనీలో గురువారం ఓ కరోన కేసు కలకలం సృష్టించింది. ఆ వెంటనే పరిశీలిస్తే మధురవాడకు తోడు మాధవధారలో ఓ కేసు, దశపల్లా హిల్స్ లో మరో కేసు నమోదు అయినట్టు వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఒకే సారి నగరంలో 3 కరోనా కేసులు నమోదు అయినట్టు సమాచారం రావడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఆందోళన చెందాల్సిన పని లేదంటూనే ఎవరి జాగ్రత్తలు వారు తీసుకోవాలని సూచిస్తోంది. ఈ కొత్త వేరియెంట్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తోంది. మళ్లీ మూతికి మాస్కులు ధరించాలని సూచిస్తోంది. చలికాలం కూడా కావడంతో ఈ వాతావరణంలో కరోనా వేగంగా విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. నిబంధనలు పాటిస్తూ జన సందోహాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదని చెబుతున్నారు. ఎక్కడ బడితే అక్కడ ఉమ్మరాదని, శీతల గాలులు ముక్కుకు తగలకుండా కప్పుకోవాలని సూచిస్తున్నారు. ఆందోళన అవసరం లేదంటూనే ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించి రద్దీ ప్రాంతాలకు వెళ్తే కచ్చితంగా మాస్క్ పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేజీహెచ్ వైద్యులు చెబుతున్నారు. జిల్లా వైదఆరోగ్య శాఖ మాత్రం రోగులను తనిఖీ చేసేందుకు అవసరమైన కిట్లను తీసుకునేందుకు సన్నాహాలు మిగతా 2లో

# ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

### -జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్.



శ్రీకాకుళం, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :రైతుకు పూర్తి భరోసా కల్పించేలా ఒక్కరు కూడా నష్టపోకుండా, అత్యంత పకడ్బంధీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా రూపొందించిందని తెలిపారు. రైతు ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరను ఇవ్వడం మన బాధ్యత ని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాల్లో ఇప్పటి వరకూ 12,194 రైతుల నుంచి 70 వేల టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఇందులో జలుమూరు, సారవకోట, నరసన్నపేట, సంతబొమ్మాళిలో రైతులు ఎక్కువ సంఖ్యలో ధాన్యం తరలించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. పలాస, రణస్థలం, పొందూరు, హిరమండలం, కవిటి, కంచిలి మండలాల్లో ఇంకా కేంద్రాలు ప్రారంభం కాకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. జీపీఎస్ పరికరాలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వంశధార, నాగావళి నదుల పరిధిలోని ప్రాజెక్టుల నుంచి ఈ ఏడాదికి రబీ పంటల సాగుకు ఆశించిన స్థాయిలో సాగు నీరు ఇవ్వడం సాధ్యం కాదని జేసీ చెప్పారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వరి పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ముందస్తు రబీ పంటలు, కాల్వల కింద ఆరుతడి పంటల సాగు తదితర అంశాలపై సమావేశంలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశధార కాలువల నుంచి రానున్న 15 రోజుల పాటు నీటిని విడుదల చేస్తామని, అలాగే నారాయణపురం నీటితో కూడా చెరువులు ఆయా చోట్ల నిండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మడ్డువలస కింద 17వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాల్సి ఉన్నా నీటి కొరత కారణంగా 1500 ఎకరాలకు మాత్రమే రబీ కింద నీరు ఇవ్వడం సాధ్యం అవుతుందని చెప్పారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శిమ్మ నేతాజీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.శ్రీధర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, బి.అర్.అర్ వంశధార ప్రాజెక్టు ఎస్ఈ డోల తిరుమలరావు, జిల్లా ఉద్యాన అధికారి ప్రసాద్, డీఎస్ఓ వెంకట రమణ, జల వనరుల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, పశు సంవర్థక శాఖ జేడీ కిషోర్, మత్స్య శాఖ నుంచి గంగాధర్, డుమా పీడీ చిట్టి రాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసు, పలువురు ఏడీలు తదితరులు హాజరయ్యారు.

# ఆడుదాం ఆంధ్రాకు 26 వరకు రిజిస్ట్రేషను

### రేపటినుంచి జట్ల కూర్పు-జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



**విజయనగరంబ్యూరో డిసెంబరు 22 మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలకు రిజిస్ట్రేషన్లు చేసుకొనేందుకు ఈ నెల 26వ తేదీ వరకు అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. క్రీడాపోటీల సన్నద్ధతపై వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పిఇటిలు, ఎంపిఓలు, మండల, నియోజకవర్గ సమన్వయకర్తలతో శుక్రవారం జాయింట్ కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సన్నద్ధతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో క్రీడా పోటీలకు మొత్తం 626 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు సుమారు లక్షా, 13 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. కొన్ని మండలాల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య తక్కువగా ఉందని, దానిని పెంచాలని కోరారు. ఆసక్తి ఉన్నవారికి ఈనెల 26 వరకు అవకాశం ఇవ్వాలని సూచించారు. మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్లు చేసుకున్న క్రీడాకారుల చేత శనివారం నాడు జట్లను రూపొందించాలని ఆదేశించారు. దీనికోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ప్రతీఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 24వ తేదీ నుంచి మ్యాచ్ షెడ్యూల్‌ను రూపొందించి, జాబితాలను ప్రదర్శించాలన్నారు. 24,25 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి క్రీడల్లో పాల్గొనేవారికి, ప్రేక్షకులకు తెలియజేయాలని ఆదేశించారు. పోటీలకు పెద్ద ఎత్తున రప్పించేందుకు, వారిని సన్నద్ధం చేసేందుకు 2కె రన్, యోగా పోటీలను నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేసి, మండల స్థాయి పోటీలకు పంపించాలన్నారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొనే జట్లకు టి షర్టులు, టోపీలను ఇస్తామని చెప్పారు. క్రీడా మైదానాలవద్ద త్రాగునీరు, ప్రథమచికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 23వ తేదీన ప్రతీ మండలంలో ఎంపిడిఓలు, ప్రత్యేకాధికారులు సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్రీడాపోటీలను ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలని, స్పోం26 నుంచి జనవరి 9 వరకు గ్రామ స్థాయిలో, 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయని జెసి తెలిపారఫ్ట్ అందాసిదర్లచేత పోటీలను ప్రారంభింపజేయాలని సూచించారు. ఈ నెల

# ఓటర్ల జాబితా సవరణకు సన్నాహాలు

### కేంద్ర ఎన్నికల అధికారులతో వీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, కమిషనర్



విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్ :ఓటర్ల జాబితాను త్వరితగతిన సవరణ చేయాలని కేంద్ర ఎన్నికల అధికారులు సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత వంటి కార్యకలాపాలపై రెండు రోజుల పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పీలతో జరిగే సమీక్ష సమావేశంలో భాగంగా విజయవాడ నోవోటెల్ హెటల్లో శుక్రవారం

# మోదీ నిరంకుశ చర్యలపై ఆందోళన చేపట్టిన ఇండియా కూటమి

### హాజరైన కాంగ్రెస్, వామపక్షాలు, ఆప్, ఎంసీపీఐ పార్టీల నేతలు

విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:ప్రధాని మోదీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను, ఎంపీల అక్రమ సస్పెన్షన్లను ఖండిస్తూ విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఇండియా కూటమి పార్టీలు సిపిఐ సిపిఎం, కాంగ్రెస్, ఆప్, సిపిఐ ఎంఎల్, ఎంసీపీఐ వంటి పార్టీల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జి గోవిందరాజులు, ఆప్ పార్టీ నాయకురాలు డాక్టరు సీతల్, సిపిఐఎం ఎల్ ఎన్ డి నాయకుడు వై కొండయ్య, ఎంసీపీఐ నాయకుడు కె శంకర్రావు తదితరులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పార్లమెంటు నుండి 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ 'ఇండియా వేదిక' శుక్రవారం దేశ వ్యాప్తంగా అన్ని చోట్లా నిరసన కార్యక్రమాలు




చేపట్టినట్టు వెల్లడించారు. భారతదేశ పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని బిజెపి ఎంపీ ఇచ్చిన సిఫారసు లేఖ ద్వారా డిసెంబర్ 13న లోక్‌సభ గ్యాలరీలోకి అగంతకులు సందర్శకులుగా ప్రవేశించి, పొగబాంబులు వదిలి అలజడి రేపారని ఈ దుర్ఘటనపై, పార్లమెంటులో భద్రతా వైఫల్యాలపై కేంద్ర హెూంమంత్రి ప్రకటన చేయాలని సదరు ఎంపీలు డిమాండ్ చేయడమే నేరంగా పరిగణించిన మోడీ సర్కార్ పార్లమెంట్ ఉభయ సభల నుండి ఆయా ఎంపీలను గెంటేసిందని దుయ్యబట్టారు. ఇది నరేంద్రమోడీ ప్రభుత్వ నిరంకుశ విధానానికి పరాకాష్ట అని, పార్లమెంట్ భవనం భద్రతా ప్రమాణాలు కాపాడలేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ఎలా కాపాడగలదని ప్రశ్నించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఇండియా కూటమి పార్టీల నాయకులు ఎం కృష్ణారావు, ఎ విమల, గుంతల సత్యనారాయణ, జి ఎస్ జె అచ్యుతరావు, జి రాంబాబు, పి చంద్రశేఖర్, వజ్జిపర్తి శ్రీనివాసరావు, సోడిదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన జనసేన పార్టీ

### ఎట్టకేలకు మహా నగరంలో వార్డు అధ్యక్షుల నియామకం-ఎన్నికలకు మూడు మాసాలు ముందు
### జనసేన సంస్థాగతంగా సిద్ధం-ఇప్పటికీ మండల అధ్యక్షులు లేని పార్టీగా రికార్డు

విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్ :జనసేన పార్టీ దూకుడు పెంచింది. ఎన్నికలు సమీపించడం,,,,టీడీపీతో పొత్తు ఖరారు కావడంతో ఇక ఎన్నికల బరిలో నిలచే అభ్యర్థులతో ముఖాముఖి సమావేశాలకు ఆ పార్టీ అధినేత జనసేనాని శ్రీకారం చుట్టారు. ఇటీవల టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కావడం...ఆ వెంటనే విశాఖ సమీపంలోని పోలిపల్లి గ్రామంలో యువగళం ముగింపు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన నవశకం భారీ బహిరంగ సభ నుంచి వచ్చిన్న ఉత్సాహంతో పవన్ కళ్యాణ్ పార్టీ సంస్థాగత వ్యవహారాలపై దృష్టి సారించారు. శుక్రవారం జనసేన కేంద్ర కార్యాలయంలో అత్యవసరంగా పలువురు ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికలల్లో జనసేన పోటీ చేసే స్థానాల ఎంపికపై పార్టీ నేతలతో చర్చించారు. ఈ భేటీకి పీఏసీ సభ్యులు, పార్టీ కీలక నేతలను పవన్ కళ్యాణ్ పిలిపించారు. కేంద్ర కార్యాలయంలో పవన్, నాదెండ్ల మనోహర్ ఇరువురు కూర్చుని నేతలతో బలాబలాలపై చర్చలు జరిపారు. టీడీపీ, జనసేన పొత్తు నేపథ్యంలో ఇరు పక్షాల కార్యకర్తలు కలిసి పని చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు. పోటీ చేసే స్థానాల్లో ఇరు పక్షాల బలాబలాలపై కూడా పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. మరో రెండు రోజులు అంటే శనివారం, ఆదివారం కూడా ఈ చర్చలు కొనసాగే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, తిరుపతి, అనంతపురం జిల్లాల నేతలతో పవన్ కళ్యాణ్ చర్చించారు. రాబోయే రెండు రోజుల్లో చర్చల అనంతరం పోటీ చేయాలనుకుంటున్న స్థానాలపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఆ తర్వాత మాత్రమే తెలుగుదేశం పార్టీతో సీట్ల సర్దుబాటుపై పవన్ కళ్యాణ్ చర్చలు జరిపే అవకాశం ఉంటుంది. విశాఖ మహా నగరానికి సంబంధించి 98 వార్డులకు అధ్యక్షులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అర్బన్ పార్టీలో సమన్వయ బాధ్యతలను ఆ పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావుకు అప్పగించారు. అయితే ఇదే పనిని గత ఏడాది క్రితం ఏర్పాటు చేసి ఉంటే పార్టీ విశాఖలో మరింత బలోపేతం అయ్యేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటి వరకూ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు మిగతా 2లో

## బాక్సైట్‌ను బడా కంపెనీలకు

# కట్టబెట్టేందుకు సర్వేకొచ్చారు

### గిరిజనుల సబ్ ప్లాన్ నిధులు ఏం చేశారో చెప్పగలరా
### సీఎం జగన్‌ను నిలదీసిన మాజీ మంత్రి

**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్** :బాక్సైట్‌ను బడా కంపెనీలకు ఎలా కట్టబెట్టాలా అనే దానిపై సర్వే చేసేందుకే సీఎం జగన్ మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటనకు వచ్చారని టీడీపీ అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై స్పందించకుండా ఆయన బర్త్‌డే సెలబ్రేషన్స్ చేసుకున్నారని ఆరోపించారు. గిరిజనులు, ఆదివాసీలపై సీఎం జగన్‌ది కపట ప్రేమని, గిరిజన ప్రాంతాలను సర్వనాశనం చేయడానికి ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. గిరిజన ప్రాంతాలను, చట్టాలను నిర్వీర్యం చేశారని, ఒక్క రూపాయి కూడా గిరిజనులకు రుణం ఇవ్వలేదని, గిరిజనులకు 16 పథకాలను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల ప్రజలు వైసీపీని నమ్మేటువంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.



ఎస్సీ యువకుడిని హత్య చేసిన అనంతబాబును సీఎం జగన్ తన పక్కనే ఎలా కూర్చోబెట్టుకున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హెూదాలో పుట్టినరోజు నాడు వచ్చి కనీసం గిరిజన సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. 2014 నుంచి 2019 వరకు ఖర్చుపెట్టినటువంటి సబ్ ప్లాన్ నిధులు చంద్రబాబు హయాంలో ఏరకంగా ఖర్చుపెట్టామో తాము చెప్పగలమని, వైసీపీ హయాంలో ఆ నిధులు ఏమయ్యాయో ఓపెన్ డిబేట్‌కు రాగలరా?...శ్వేత పత్రం విడుదల చేయగలరా?.. అని కిడారి శ్రావణ్ సవాల్ చేశారు. బాక్సైట్ తవ్వకాల్ని పూర్తిగా వ్యతిరేకించి జీవో నెంబర్ 97 రద్దు చేసినటువంటి మిగతా 2లో

# సమస్యలపై ఆదివాసీల ఆందోళన



**అరకులోయ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివాసులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన గిరిజనులు పాలకులు, అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న మండల పరిషత్ పూర్వపు భవనం ఎదుట గిరిజనులు జెండాలను చేత పట్టుకొని బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో పాలకవర్గం సభ్యుల సమావేశం నిర్వహణకు తీవ్ర ఆటంకం కలిగింది. సమావేశంలో చోటు చేసుకున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని మండల సర్వసభ్య సమావేశం మధ్యలో ఆందోళనకారుల వద్దకు ఎంపీడీవో సిహెచ్.వెంకటేష్ వెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం, ఆందోళన విరమించి సమావేశం సజావుగా జరగడానికి అవకాశం కల్పించి సహకరించండి అని కోరినప్పటికీ గిరిజనులు ఆయన మాటలను పెడచెవిన పెట్టి తమ కార్యకలాపాలను యధావిధిగా కొనసాగించారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ ఆందోళనకారుల వద్దకెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆందోళనను విరమించి తిరుగు ముఖం పట్టారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు కోరారు. గిరిజన రైతులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన వరి పంట తుఫాను ప్రభావంతో నేలమట్టమయిందని, పంట చేతికి వచ్చే తరుణంలో అకాల వర్షాలు దెబ్బతీయడంతో రైతాంగం ఆందోళన చెందిందని ఎమ్మెల్యేకు ఆయన వివరించారు. మిచాంగ్ తుఫాన్ లో ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంట నీట మునిగి పోవడం పట్ల గిరిజన రైతులు నిశ్చాయ స్థితిలో ఉన్నారని, ఈ మేరకు రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే చెట్టి. ఫాల్గుణ, ఎంపీడీవో సిహెచ్. వెంకటేష్ లను కిండంగి.రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, సిపిఎం నాయకులు గతుం, బుజ్జి బాబు, జగన్నాథం, అప్పలస్వామి, కోగేష్, చిట్టిబాబు, మొదునో తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో మోకాళ్లపై నిలబడి అంగన్వాడీల నిరసన



**మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** సమస్యలను పరిష్కరించాలంటూ మండల కేంద్రం మునగపాక లో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన శుక్రవారం నాటికి 11 రోజుకు చేరుకుంది. మిట్టమధ్యాహ్నం మండుటెండను సైతం లెక్కచేయకుండా మోకాళ్లపై నుంచొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీల నిరసన కార్యక్రమాన్ని సిఐటియు మండల నాయకులు ఎస్ బ్రహ్మాజీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయపరమైన కోర్కెలకై ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మొండి వైఖరి వీడి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆడారి రామలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి, హేమలత, అంజలి, నాగమణి, తులసి లక్ష్మి, ఉమా, బొడ్డేడ లక్ష్మి, భవాని, చంద్రమౌళి వెంకట సత్యవతి పాల్గొన్నారు.

# విశాఖలో కరోనా కలకలం....!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోంది. ఎక్కువ మంది జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి ప్రాథమిక లక్షణాలతో వచ్చే వారిని స్క్రీనింగ్ చేయాలని భావిస్తోంది. గతంలో ఉన్నంత ఆందోళన అయితే అక్కర్లేదని, కానీ జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే వారు తప్పకుండా మాస్క్ ధరించి ఇంట్లోనే ఉండడం శ్రేయస్కరంగా చెబుతున్నారు.

# చిన్న శ్రీను ఎమ్మెల్యేగా...

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది.ఎచ్చెర్ల లో దాదాపుగా మజ్జి శ్రీనివాసరావుకు ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలను పేరు పెట్టి పిలుస్తారు.అందరితో పరిచయాలు, సంబందాలు ఉన్నాయి. శృంగవరపుకోట నియోజకవర్గం లో ఐదు మండలాల్లో వైసీపీ నాయకులు,కార్యకర్తలతో మజ్జి శ్రీనివాసరావు కు మంచి సంబంధాలు ఉన్నాయి. శృంగవరపుకోట నియోజకవర్గం లో నెక్కలి నాయుడు బాబు కు కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్, వెచలపు చిన రామునాయుడుడీసీసీబీ చైర్మన్ పదవి, ఇందుకూరి రఘురాజుకు ఎమ్మెల్సీ పదవిలు ఇప్పించడంలో మజ్జి శ్రీనివాసరావు కృషి ఉందనే ప్రచారం ఉంది.ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కు టిక్కెట్ రాకపోతే మరో ప్రత్యామ్నాయంగా మజ్జి శ్రీనివాసరావు పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దాదాపుగా ఎమ్మెల్యే టిక్కెట్ రేసు లో ఉన్న వారికి పదవులు రావడంతో చిన్న శ్రీనుకు టిక్కెట్ క్లియర్ గా ఉంది. అయితే ప్రదానంగా మజ్జి శ్రీనివాసరావుపోటీ చేసే నియోజకవర్గం ఎచ్చెర్ల ముందు వరసలో ఉండగా, రెండో స్థానంలో శృంగవరపుకోట నియోజకవర్గం గా ఉందని ప్రచారం సాగుతోంది. మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే విషయం తెలియాలంటే కొద్దీ రోజులు ఆగాల్సిందే మరీ..!!

# దూకుడు పెంచిన జనసేన పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి చర్యలు తీసుకోని జనసేనాని ఇప్పుడు హడావిడిగా అర్బన్ కమిటీలను నియమించి ఎన్నికలకు వెళ్లడం పట్ల పెదవి విరుస్తున్నారు. టీడీపీతో పొత్తు నేపథ్యంలో ఇప్పటికే పార్టీని బలోపేతం చేసి ఉంటే బాగుండేదని అంటున్నారు. మూడు మాసాల్లో ఎన్నికలు పెట్టుకుని ఇప్పుడు వార్డు అధ్యక్షులను నియమించడం వల్ల పార్టీకి ఏ మేర లాభం చేకూరనుందో ఆ పార్టీ అధినాయకత్వమే ఆలోచించాలని అంటున్నారు. ఇప్పటికైనా దూకుడు పెంచినట్టు కనిపిస్తోందని ఈ విధానం ఎంత కాలం ఉంటుందో కూడా వేచి చూడాల్సి ఉంటుందని ఆ పార్టీ నేతలే చెప్పుకుంటున్నారు. ఇప్పటి వరకూ నగరంలో వార్డు అధ్యక్షుల నియామకం జరుగలేదు. మండల స్తాయిలో ఇప్పటికీ అధ్యక్షులు లేరు. మూడు మాసాల్లో ఎన్నికలు జరుగుతున్న వేళ హడావిడిగా నియామకాల పట్ల కొందరిలో పెదవి విరుపు కనిపిస్తోంది.

# బాక్సైట్‌ను బడా కంపెనీలకు

(మొదటి పేజీ తరువాయి)

ఘనత చంద్రబాబు నాయుడుదేనని, కానీ జగన్ పాలనలో అక్రమ మైనింగ్ ఏజెన్సీలోనే జరుగుతోందని, లేటరైట్ మైనింగ్ విచ్చల విడిగా సాగుతోందని ఆరోపించారు. స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు నూటికి నూరుశాతం ఇవ్వాలన్న జీవో నెం3ను రద్దు చేశారన్నారు. జీవో నెం.3కు చట్టబద్దత కల్పించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో విశాఖపట్టణం జిల్లా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సూచించిన అంశాలపై త్వరితగతిన సవరణలు చేసేందుకు సన్నద్దంగా ఉన్నట్టు ప్రకటించారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ అగన్వాడీలు ధర్నా.



తగరపువలస డిసెంబర్ 22 మేజర్ న్యూస్. భీమిలి నియోజకవర్గం లో పని చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో తగరపువలస అంబేద్కర్ కూడలి నుంచి ఎన్ హెచ్ ఫైవ్ రోడ్ వరకు ర్యాలీగా వెళ్లి ఒక ఉప్పెన గా నాలుగు మూల నుండి హైవే రోడ్లు ముట్టడించారు. విశాఖపట్నం నుంచి విజయనగరం వైపు, విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు ట్రాఫిక్ నిలిచిపోవడం జరిగింది.సుమారుగా 500 మంది అంగన్వాడీ ఉద్యోగులతో ఎన్ హెచ్ ఫైవ్ హైవే రోడ్డును అడ్డగించటం జరిగింది. ర్ స్ ఎన్ మూర్తి మాట్లాడుతూ గవర్నమెంట్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు చూపించే చొరవ కనీసం ఉద్యోగుల డిమాండ్ల మీద చూపించలేదన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉండే ప్యాలెస్ లో అంగన్వాడీ ఉద్యోగులు అంగన్వాడీ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల పట్ల మాట్లాడిన శిశు సంక్షేమ శాఖ మంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి అంగన్వాడీల జీతాలు పెంపుదల వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 పెంచాలని డిమాండ్ చేశారు అలాగే పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జీరు శంకర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలు యొక్క కోరికలను డిమాండ్లను తక్షణమే డిమాండ్ చేశారు.ఎన్ హెచ్ వై రోడ్డు పోలీసులకు అంగన్వాడీ ఉద్యోగులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు అతి కష్టం మీద అంగన్వాడి ఉద్యోగులను బలవంతంగా లాక్కొని వెళ్లి పోలీస్ జీప్ లో తీసుకొని భీమిలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ర్ స్ ఎన్. మూర్తి నీ, రవ్వ నరసింగరావు ను, జనసేన నాయకులు ను అరెస్ట్ చేయిటం జరిగింది.

## మహిళలకు రక్షణ కల్పించండి గ్రామ ప్రజలు ఆవేదన



భీమునిపట్నం,డిసెంబర్ 22 మేజర్ న్యూస్..భీమిలి మండలం దాకమర్రి పంచాయితీ రామనాయుడుపేట మహిళలకు రక్షణ కల్పించమని భీమిలి పోలీస్ స్టేషన్ కు గ్రామస్తులు,మహిళలు ఆశ్రయించి పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే..రామునాయుడు పేటలో మూడు ప్లేవుడ్ కంపెనీలు ఉన్నాయి.ఈ కంపెనీలో ఒరిస్సా,బీహార్ రాష్ట్రాలకు చెందిన వాళ్ళు 400 మంది వర్కర్స్ ఉన్నారు.వీళ్ళ తరుచు స్థానిక మహిళల పై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.రెండు రోజుల క్రిందట బీహార్ చెందిన శశాంక్ అనే వ్యక్తి విద్యార్థినిపై హత్య ప్రయత్నంచేశాడు.దీనివల్ల గ్రామంలోని మహిళలు పశువులు పెంపకం కోసం వెళ్తే వాళ్ళు ఏం చేస్తారో అని భయపడుతున్నారు. గతంలో చాలాసార్లు స్థానిక మహిళలు, ఇంజనీరింగ్ విద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.ప్లేవుడ్ యాజమాన్యం కంపెనీకి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని ఎస్ఐ తాతారావు కు తెలిపి ఫిర్యాదు అందజేసి మహిళలకు రక్షణ కల్పించమని కోరారు.ఈ కార్యక్రమం లో భీమిలి జనసేన నాయకులు గుడివాడ. కిరణ్ కుమార్, గురునాయుడు,రాము,సన్యాసి,తాత,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిఏ వీ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :శ్రీనివాస రామానుజన్ గణిత దినోత్సవ వేడుకలు బుచ్చిరాజు పాలెం లో గల డి.ఏ.వి పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాంతీయ సంచాలకులు ఎం.ఉమామహేశ్వర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజ జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ ప్రపంచానికి ఎనలేని సేవలందించారని, భారతదేశానికి ఖ్యాతిని తెచ్చారని ప్రశంసించారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేంబోలు మహాదేవ శాస్త్రి మాట్లాడుతూ పిల్లలకు చక్కగా గణిత ట్రిక్స్ నేర్చుకోవాలని చెబుతూ రామానుజన్ చేసిన కొన్ని ట్రిక్స్ ప్రత్యక్షంగా చేసి చూపించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేశారు.

## కలిగొట్ల భాస్కరరావు వర్ధంతి సందర్భంగా 100 మందికి దుప్పట్లు , ఆహారం పంపిణీ



భీమునిపట్నం, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ : కీ"శే" కలిగొట్ల భాస్కరరావు వర్ధంతి సందర్భముగా కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్,ఆనందపురం , వలందపేట, మొదవలస ప్రాంతాలలోని రోడ్డు ప్రక్కన గుడారాలలో నివసించుచున్న సంచారజాతులైన సుమారు 100 మందికి ,గురువారం రాత్రి 8 గం. కు ఆహారం, దుప్పట్లు, బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలిగొట్ల వారి కుటుంబ సభ్యులు , ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం.



పద్మనాభం,డిసెంబర్22, మేజర్ న్యూస్: మండలంలో మద్దిగ్రామం, పద్మనాభం గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవంను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రామాజనజన్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలుగించి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గణితంలో పలు అంశాలను రంగువల్లుల ద్వారా తెలియజేసారు. అలాగే గణితం అంటే భయం లేకుండా సులభతరంగా గణితంను చేయవచ్చునని పలు రకాల కృత్యాల ద్వారా చేసి చూపించారు. అలాగే నృత్య ప్రదర్శనల ద్వారా కూడా విద్యార్థులు చేసి చూపించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణితశాస్త్ర పితామహుడు ఆశయాలను వివరించారు. మద్దిగ్రామంలో గణిత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. ప్రసూన్న , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వివాహ కలెక్షన్ ఆవిష్కరణ

విశాఖపట్నం మేజర్ న్యూస్:వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ తన వెడ్డింగ్ కలెక్షన్ లో భాగంగా అందరికి గౌరవానని తెచ్చిపెట్టే వేష్టి పంచకచమ్ లను పరిచయం చేసిందని బ్రాండ్ అంబాసిడర్ అయినటువంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ద్వారా ఈ అనుబంధాన్ని దక్షిణ భారతదేశంలో ఆవిష్కరించిందని మీడియా ప్రతినిధి తెలిపారువివాహ వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు ప్రతీ పండుగ సందర్భంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా ఉన్న సంస్థ మాన్యవర్ అని ఇప్పటికే ఎన్నో అద్భుతమైన వేడుకలకు సంబంధించిన వస్త్రాలను ప్రపంచానికి అందించిందని తాజాగా వివాహ కలెక్షన్ లో భాగంగా పంచకచం వేష్టికి సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు . ఈ ప్రారంభానికి గుర్తుగా, మాన్యావర్ తైయార్ హొకే ఆయే" బ్యానర్పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్ ను ఆవిష్కరించిందని ఈ ఫిల్మ్ లో బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్ తన వివాహ వేడుక కోసం పంచకచం ధరించి కన్పిస్తారని . ఇందులో ఆయనకు జోడీగా శోభిత దూళిపాళ్ల నటంచిందన్నారు .ఈ సందర్భంగా వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ శ్వేదాంత్ మోడీ కొత్త లాంచ్ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వృద్ధి చెందిన మీషో యాప్

విశాఖపట్నం మేజర్ న్యూస్ : మీషో ఆన్ లైన్ వ్యాపారయాప్ గణనీయమైన రికార్డులను సాధించినదని దేశం నాలుగు చెరగుల మీషో అద్వితీయమైనవ్యాపారం నిర్వహించినదని మీడియా ప్రతినిధి తెలిపారు మీషో ఆన్ లైన్ వ్యాపారం మరింత బలోపేతం చేయుటలో 14 కోట్ల వినియోగదారులు తమ వ్యాపార లాదేవీలు నిర్వర్తించారని . సుమారు 80శాతం ఆర్డర్లు టైపు 2 మార్కెట్ల నుండి రావటం గమనార్హంమని 2023వ సంవత్సరంలో సుమారు 14.5 కోట్ల మంది ఖాతాదారులు ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని రికార్డు నెలకొల్పిందని అందుకు నిదర్శనంగా సూరత్, గుజరాత్ లోని నగలపైన అభిమానంతో, మీషో వేదిక ద్వారా 20,000 పైగా ఆర్డర్లు అందించి, రియల్ బాజీగర్ గా టైటిల్ గెలుచుకునేలా చేసారన్నారు . అలాగే ఇంటి అలంకరణ కోసం ఫర్నీచర్, ఫిక్చర్స్ వంటివి, తోరణాల నుండి దివ్వెల వరకు క్రిస్మస్ పవిత్రదినోత్సవం నకు భాగల్పూర్, దిండిగల్, జోర్హాట్ లలోనో దుకాణాలు అలంకరణ సామాగ్రి అందుబాటులో ఉన్నాయన్నారు

# పీపీఎల్ పాటలకు కాపీరైట్

విశాఖపట్నం డిసెంబర్20 మేజర్‌న్యూస్ ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (పిపిఎల్) ఇండియా 70 లక్షల పాటల విస్తృతమైన కేటలాగ్ను రక్షించేందుకు సిద్ధమైంది. దానికి కారణం కాపీరైట్ ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఢీల్లీ గౌరవ హైకోర్టు డిహెచ్చి అద్భుతమైన నిర్ణయాన్ని అందించిందని ఆసంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. దీనివలన అవసరమైన లైసెన్స్ లేకుండా పిపిఎల్కు సంబంధించిన కాపీరైట్ పాటలను ప్లే చేసే అవకాశం ఉండదన్నారు. కాపీరైట్ మ్యూజిక్ రంగంలో పీపీఎల్ ఇండియా 80 ఏళ్లుగా సేవలు అందిస్తుందన్నారు. నాల్గు వందల పెస్ మ్యూజిక్ లేబుల్అచే కేటాయించబడినన స్పీడ్ రికార్డ్ లు పాటల శ్రేణిని నిర్వహిస్తుందన్నారు.

## బుల్లయ్య కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్- ఈవీ ల్యాబ్ ప్రారంభం



మేజర్‌న్యూస్, విశాఖపట్నం డిసెంబర్ 22: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలెజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టీవీఎస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్ సంయుక్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ – ఈవీ ల్యాబ్ ను శుక్రవారం కళాశాల లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బుల్లయ్య కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ జి మధు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ఎలక్ట్రిక్ వెహికల్ ల్యాబ్ ప్రారంభించేందుకు ఇరువురు ఎంవోయూపై సంతకాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్ విభాగంలో అవసరమైన సైద్ధాంతిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రం అందిస్తుందని తెలిపారు. అలాగే ఈవీ విభాగంలో తాజా పరిణామాలను తెలుసుకోవడానికి వినియోగ పడుతుందన్నారు. ల్యాబ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇతర ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు చేరడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇందులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో టీవీఎస్ టీఎస్ కు చెందిన నిపుణులైన శిక్షకులు శిక్షణ ఇస్తారని ఆయన వెల్లడించారు. టీవీఎస్ టీఎస్ సీఈఓ జి. నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను బహిర్గతం చేయడం, వివేకం గల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడం కేంద్రం ప్రధాన లక్ష్యంఅని స్పష్టం చేశారు. ఇంకా కార్యక్రమంలో బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య దీపక్ చౌదరి, డాక్టర్ జి ఆనంద్, డాక్టర్ వి రాధాదేవి, కళాశాలల ప్రిన్సిపల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఎవల్యూటిజ్' 10వ వార్షిక వేడుకలు

విశాఖపట్నం, మేజర్‌న్యూస్ డిసెంబర్ 22: విశాఖలో ప్రధాన కార్యాలయంగా ఉన్న ఐటి ఆధారిత సేవలు, ఐటి ఉత్పత్తుల కంపెనీ ఎవల్యూటిజ్, ఈరోజు తన సంవత్సర–సంవత్సరానికి రెండంకెల వృద్ధిని ప్రకటించింది. ప్రస్తుతం భారతదేశంలో 650 మంది నిపుణులతో బలమైన శ్రామికశక్తిని కలిగి ఉందని, వీరిలో 500 మంది విశాఖపట్నం, యు హైదరాబాద్ లో పని చేస్తున్నారని సంస్థ వ్యవస్థాపకుడు, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస అరసాడ తెలియజేశారు. అదనంగా 150 మంది గ్లోబల్ లొకేషన్లలో పని చేస్తున్నారు, కంపెనీ తన కార్యాచరణ స్థాయి, సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని ప్రదర్శించిందన్నారు. ఈ కంపెని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా, ఇతర డీప్ టెక్ ప్లాట్ఫారమ్లపై అధునాతన ఉత్పత్తులు, ప్లాట్ఫారమ్లను నిర్మిస్తోందని, వివిధ సంస్థలకు హామీ ఇచ్చిన వ్యాపార ఫలితాలు, అంతరాయం లేని కస్టమర్ సేవలు తదితర ఐటీ, డిజిటల్ సేవలను ఎవల్యూటిజ్ అంది స్తోందని పేర్కొన్నారు. ఐటీ కన్సల్టింగ్ కంపెనీగా చికాగోలో సంస్థ స్థాపించ బడిందని, ఇప్పుడు తన విజయవంతమైన 10వ ఏడాది వేడుకలను విశాఖ లో జరుపుకుంటుందన్నారు.

# జనవరి 5న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**విజయనగరం టౌన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యాలయం లో జిల్లా %ంషి% మోర్చ కార్యవర్గ సమావేశం విజయనగరం పార్లమెంట్ ఎస్.సి. మోర్చ అధ్యక్షులు టోంపాల అప్పల రాజు అధ్యక్షత న జరిగినది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్.సి.మోర్చ అధ్యక్షులు శ్రీ గుడిసె దేవానంద్, విశిష్ట అతిథిగా నడుకుదిటి ఈశ్వర రావు( ఎన్. ఈ. ఆర్) పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్. ఈ. ఆర్) మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో దళితుల పై దాడులు, వారి మీద తప్పుడు కేసులు పెరిగాయి, అంతే కాకుండా ఎస్.సి. కార్పొరేషన్ నిధులు ఇవ్వకుండా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కదారి మళ్లిస్తున్నారు బీజేపి నాయకులు ఆరోపించారు, ఎస్.సి. రిజర్వేషన్ పోరాటానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుంది అని బీజేపీ పార్టీ అధ్వర్యంలో చలో విజయవాడ లో జనవరి 5 న జరగబోయే ఎస్.సి. మోర్చా మహా సభ కి ఉత్తరాంధ్ర నుంచి భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. వీరి తొ పాటు బిజెపి పార్టీ నాయకులు విజయనగరం ఎస్.సి. మోర్చా ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.విజయలక్ష్మి ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి వర్మరాజు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




కూసుమంచి సుబ్బారావు ,రాష్ట్ర ఎస్.సి.మోర్చా సెక్రటరి దుక్క అది నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్నన రాజంద్ర లింగాల సూర్య నారాయణ ,రాష్ట్ర ఎస్.సి. మోర్చా ప్రధాన కార్యదర్శి రాజశేఖర , రాష్ట్ర మహిళ మోర్చా కార్యవర్గ సభ్యులు రాణి, ఎస్.సి. మోర్చా సెక్రటరీ సోము మహేష్, ఎస్.సి.మోర్చా ఉపాధ్యక్షులు గౌరీ శంకర్,వంటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషను

## - మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## - విజయనగరం వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు

**విజయనగరం క్రైమ్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేస్తున్న సనపల అజయ్ కుమార్ ఇటీవల ఎస్.ఎల్.పి.ఆర్.బి విడుదల చేసిన ఎస్ఐ నియామకాల్లో సివిల్ ఎస్ఐ గా జోన్ 1 ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ – పోలీసుశాఖలో సివిల్ ఎస్ఐగా ఎంపికైన వన్ టౌన్ పోలీసు స్టేషను కానిస్టేబులు సనపల అజయ్ చేసిన కృషి, సాధనకు ఫలితం లభించిందన్నారు. సాధించిన ఫలితంతో సంతృప్తి చెందకుండా మరింత ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రయత్నం సాగించాలన్నారు. అనంతరం, అజయ్ ను సిఐ బి వెంకటరావు మరియు ఇతర ఎస్ఐలు, సిబ్బంది అభినందించి, శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అజయ్ తో కేక్ కట్ చేసి, అజయ్ కు తినిపించారు. అజయ్ ఎం.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో బి. టెక్ చదివి, 2017లో కానిస్టేబులు గా ఎంపికై, 2019 నుండి వన్ టౌన్ పోలీసు స్టేషనులో పని చేస్తున్నారు. అజయ్ తండ్రి అప్పాజీ ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేసి, ఉద్యోగ విరమణ చేయగా, తల్లి గృహిణిగా ఉంటున్నారు. అజయ్ భార్య అగ్రికల్చర్ అసిస్టెంట్



గాను, తమ్ముడు ఐ.బి.ఎం లో సాఫ్ట్ వర్ ఇంజనీర్ గా కనడాలో పని చేస్తున్నారు. %ూ్రా=దీ% విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో జోన్ 1లో సివిల్ ఎస్ఐ గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు, ఎస్ఐ లు భాస్కరరావు, అశోక్ కుమార్, నరేష్, తారకేశ్వర రావు, రామ గణేష్, గోపాల్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశికి ముస్తాబవుతున్న దేవాలయాలు

**మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు దేవాలయాలు శనివారం జరిగే ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమాలకు సిద్ధమవుతున్నాయి. పాటిపల్లిలో గల అహోబిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక పూజలతో పాటు గిరి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నాగులపల్లి పాటిమీద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలతో పాటు ధ్వజస్తంభ అవరోహణ భారీ అన్నసమా రాధన నిర్వహిస్తున్నారు. మునగపాక కాశీ విశాలాక్షి దేవాలయంలో గీత జయంతి వేడుకలు నిర్మిస్తున్నారు.

ఈ సందర్భంగా గీతా పారాయణం చేస్తున్న తేలు నూకరాజును ప్రత్యేకంగా సన్మానించేందుకు ఏర్పాటు చేస్తున్నారు గీతా జయంతి పటణ పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. వాడపల్లి వెంకటేశ్వర ఆలయంలో కూడా ముక్కోటి ఏకాదశి పూజలు జరుపనున్నారు.

## మునగపాకలో 321 హెక్టార్లు గాను రైతులకు
# 54 లక్షల 70 వేల పంట నష్టం పంపిణీకి సిద్ధం



మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మునగపాక మండలంలో 1876 మంది రైతులకు చెందిన 321.78 హెక్టార్లలో పంట నష్టం గుర్తించి 54 లక్షల 70 వేల 260 రూపాయలు పంపిణీకి జాబితా తయారైనట్లు మండల వ్యవసాయ అధికారిని జోష్నా కుమారి తెలిపారు. మునగపాక సచివాలయంలో రైతుల పంటల నష్టం గణన వివరాలను తెలియజేసే జాబితాను సర్పంచ్ దిమ్మల అప్పారావు శుక్రవారం మునగపాక సచివాలయంలో అతికించారు. మునగపాక పంచాయతీ పరిధిలో 65 హెక్టార్లలో 305 మంది రైతులకు 11 లక్షల 5000 రూపాయలు పంట నష్టపోయినట్లుగా గుర్తించారు. మండల వ్యవసాయ సలహా మండలి కన్వీన ర్ పొలిమేర పూర్ణ చంద్ర గణేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పంట నష్టం కింద హెక్టార్కు 17000 నష్టపరిహారంగా ప్రకటించడం జరిగింది అన్నారు. కార్యక్రమం లో సచివాలయ కన్వీనర్ పొలిమేర గణేష్, వ్యవసాయ సహాయకులు కే గౌరీ సింధుజ పవన్ కుమార్, సచివాలయ కార్యదర్శి శివ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో గణితంలో ప్రతిభ
# చూపిన విద్యార్థులకు అభినందన



మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: గణిత దినోత్సవం సందర్భంగా తిమ్మరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణితంలో ప్రతిభ చూపి మండల, జిల్లాస్థాయి దాటి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న తిమ్మరాజుపేట విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. 8వ తరగతి చెందిన శరణ్య, తొమ్మిదవ తరగతి చెందిన ఆదిత్య, పదవ తరగతి చెందిన కుసుమప్రసాద్ లు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవడంతో వీరిని ప్రత్యేకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి అప్పారావు ఉపాధ్యాయులు టి లక్ష్మినాయుడు, మారమ్మ తదితరులు అభినందించారు. పాఠశాల స్థాయిలో గణితంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




బుచ్చయ్యపేట, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిబ్బిడి లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా పిల్లలందరూ ఉత్సాహం గా ప్రాజెక్టులను చేసి శిబిరం లో ప్రదర్శించారు. ఈ శిబి రాన్ని మండల విద్యాశాఖధికారి బి. కె. యస్. విశ్వేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పంజలి ఘటించారు. పిల్లలు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లను ప్రతీ ఒక్కరూ ఆసక్తిగా తిలకించి డమే కాకుండా వారి ప్రతిభను మండల విద్యా శాఖాధికారి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రామానుజం జీవిత చరిత్రను మరియు అతను సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేసారు. శిబిరంలో ప్రాజెక్టు లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయ సిబ్బంది అచ్చంనాయుడు, విజయకుమార్, శివజ్యోతి, వెంకట్

# కేడిపేటలో లగుడు నూకినాయుడు వర్ధంతి



గొలుగొండ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం కెడిపేట లో శుక్రవారం కామ్రేడ్ లగుడు నూకినాయుడు 26వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానుల నూకినాయుడు స్థూపం వద్ద జోహార్లుఅర్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు జడ్పీటీసీ వారా నూకరాజు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, గొలుగొండ, కొయ్యూరు కార్యదర్శులు మేకా భాస్కరరావు, దేముడు, జి.గురుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలకు
# పౌష్టికాహారం కిట్లు పంపిణీ



మాకవరపాలెం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండలంలోని కొండల అగ్రహారంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నర్సీపట్నం సిడిపివో మేరీ సువార్త శుక్రవారం కొండల అగ్రహారంలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు.

## అమ్మో కుక్కలున్నాయి బాబోయ్..
# హడలిపోతున్న వార్డు ప్రజలు
### ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు



నర్సీపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటిలో కుక్కల బెడద అధికమైంది. ఏ వార్డులో చూసిన కుక్కలతో ప్రజలు హడలిపోతున్నారు. పాదచారులపై ఎగబడి గాయాలు చేయడమే కాకుండా ద్విచక్ర వాహనాలను సై వెంటాడుతున్నాయి. గతంలో పలువురు ఇంటి యజమానులు తమ ఇంటి గేడుకు కుక్కలు వున్నాయి జాగ్రత్త అయి బోర్డు పెట్టేవారు, ప్రస్తుతం వార్డుల ఎంటరెన్స్‌లో కుక్కలు వున్నాయి అన్న బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చిన్న, పెద్దా అనే తేడా లేకుండా కుక్కలు దాటి చేసి గాయపరుస్తున్నాయి. అధికారికంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 13వ తేదీని 3కేసులు, 17వ తేదీన 7 కేసులు నమోదయ్యాయి. ఇక ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకున్న వారు లెక్కలేనన్ని వున్నాయి. నాలుగు రోజుల్లో కుక్క కాటు వి పది కేసులు నమోదయ్యాయంటే కుక్కల బెడద ఎంత తీవ్రంగా వుందో అధికారులు, పాలకులు అర్థం చేసుకోవాలంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు నర్సీపట్నం మున్సిపాలిటీలో అధికారులు పనిచేస్తున్నారా అని విమర్శలు లేకపోలేదు. కాగా వార్డు కౌన్సిలర్ల వద్ద మొరపెట్టుకున్నా వారు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్క కాటు ను ఏమాత్రం తేలికగా తీసుకోక కూడదని ప్రాణానికే ప్రమాదమని వైద్యులు చెబుతున్నా ఇటు అధికారులు, అటు పాలకులు పట్టించుకోక పోవడం శోచనీయం. ఇప్పటికైనా అదికారులు స్పందించి కుక్కలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డుపై బైటాయించి అంగన్వాడీలు నిరసన



గొలుగొండ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: తమ డిమాండ్లు పరిష్కరించాలని గొలుగొండలో అంగన్వాడీలు శుక్రవారం రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను చిన్నచూపు చూడటం తగదన్నారు. గత 11 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అప్పటి వరకు సమ్మెను కొనసాగిస్తామని చెప్పారు.

## అంగన్వాడీల విధులలోకి
# వాలంటీర్లు పౌష్టికాహారం కిట్లు పంపిణీ



మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: అంగన్వాడీ హెల్పర్లు , వర్కర్ల చేస్తున్న బంద్ కారణంగా బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందడంలేదు. దీంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా వర్కర్లు హెల్పర్లు అందించే పౌష్టికాహారాన్ని అందించే విధంగా వాలంటీర్లకు బాధ్యతలను అప్పగించారు ప్రతీ నెల అందిస్తున్న పౌష్టికాహారం కిట్లు ఏ ఒక్క బాలింతకు కానీ, గర్భిణీకి కానీ, చంటి పిల్లలకు కానీ ఇబ్బంది జరగకుండా ఉండే విధంగా ఈ విధులను వాలంటీర్లకు అప్పగించడం తో శుక్రవారం మునగపాక గ్రామ వాలంటీర్లు అందజేయడం జరుగింది.

# పంచాయతీ ప్రజా ధనం దుర్వినియోగం!
## అక్రమాల వసుల పై సచివాలయ సెక్రటరీ రవి రాజాపై కలెక్టర్ కు ఫిర్యాదు!

పెదబయలు, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కేంద్రంలో గల సీతగుంట పెదబయలు మేజర్ పంచాయతీ ప్రజాధనం దుర్వినియోగం అక్కమావసులపైకార్యదర్శి రవి రాజా పై జిల్లా కలెక్టర్ కు స్పందనలో పలువురు ఫిర్యాదు చేయడంపై. ప్రదా భయాలు ఎంపీడీవో విగ్గింగ్స్, ఏవో పూర్ణయ్య పంచాయతీ కార్యాలయంలో రహస్యంగా విచారణ జరిపినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పంచాయతీ రాజ్ నియనిబందనలకు విరుద్ధంగా వివిధ రకాల ఇంటి పన్నులు, ఇంటి షాప్ పన్నులు ,పేరిట తన వ్యక్తిగత( తన భార్య అకౌంట్ లో) ఇల్లు పన్ను పేరిట అలాగే నో అబ్జెక్షన్ సర్టి ఫికెట్ కొరకు వేల సంఖ్యలో ప్రజా ధనం అక్రమంగా వసూళ్ళు చేస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే కార్యదర్శి పై విచారణ చేపట్టాలని పెదబయలుఎంపీడీవో విగింగ్సు్కి విచారణకు ఆదేశించారు దీంతో గురువారం సాయంత్రం సర్పంచ్, ఎంపీటీసీ, ఫిర్యాదు దారులు ఎదుట అధికారులు విచారించి పంచాయతీ రికార్డులను బ్యాంకు ఖాతాలను స్వాధీనపరుచుకున్నారు. పంచాయితీ పన్నులు దుర్వినియోగంపై ఎంతవరకు అక్రమాలు జరిగాయి అన్న విషయం అధికారులు వేలాడించలేదు. గతంలో పంచాయతీ సర్పంచు దృష్టికి కార్యదర్శి అక్రమ లపై ఫిర్యాదు వెళ్లడంతో పలుమార్లు ప్రజాప్రతినిధులు హెచ్చరించిన తీరు మారక పోవడంతో. పంచాయతీ ప్రజలు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుస్తుంది. ఏదేమైనాప్పటికీ కార్యదర్శి అవినీతి అక్రమాలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో న నీ వేసి చూడాల్సిందేనని పంచాయతీ ప్రజలతోపాటు సర్పంచి ఎంపీటీసీ వేచిచూస్తున్నారు.

# జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



అరకులోయ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని పాంగి.నిర్మల జాతీయస్థాయి అండర్ 20 రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్టు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్స్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ, డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారు విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నవాబ్ గంజ్ లో ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల్లో జరిగే పోటీలో గిరిజన విద్యార్థిని పాల్గొంటుందన్నారు. జాతీయస్థాయి అండర్ 20 రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థినికి పట్టాసి ఫౌండేషన్ తరపున పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు కళాశాలల ప్రిన్సిపల్స్ సమక్షంలో ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుష్ప రాజ్, స్పోర్ట్స్ ఇంచార్జి నాగబాబు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.అప్పారావు, అధ్యాపకులు కొండబాబు, గణేష్, లచ్చన్న, డాక్టర్ మురళి, డాక్టర్ బలరాం, డాక్టర్ సుభాష్, లైబ్రేరియన్ కామేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



మాకవరపాలెం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మాకవరపాలెం దుంగలవాని పాలెం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో జెడ్. గంగవరం గ్రామానికి చెందిన పి.రాము(30) ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలు కాగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# వైకుంఠ ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనం



బుచ్చయ్యపేట, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 23వ తేదీ శనివారం వడ్డాది గిరిజాంబ గిరిపై కొలువై ఉన్న శ్రీదేవి భూదే వి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించ నున్నారు.ఈ మేరకు ఆలయ ఈవో శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ సంద ర్భంగా స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి తెల్లవారుజాము నుండి విశేష పూజలు, అభిషేకాలు చేయనున్నట్లు అర్చకులు అంగర శ్రీ కాంతాచార్యులు తెలిపారు.

# ఎస్ఐ పోస్టులకు ఎంపికైన రిషి విద్యార్థులు



నర్సీపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్ఐ పోస్టులకు ఎంపికయ్యారు. స్థానిక రిషి డిగ్రీ కళాశాలలో చదివిన కె.నాని, కె.దుర్గాప్రసాద్‌లు రావికమతం మండలం పొన్నవోలు గ్రామానికి చెందిన వారు. వీరు గతంలో నాలుగు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం ఎస్ఐ పోస్టుకు ఎంపిక కావడంతో వీరిని రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోన సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఇంకా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే వీరికి రిషి స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ అభినందన సభలో డైరెక్టర్ ఆర్వై నాయుడు, ప్రిన్సిపాల్ సీహెచ్.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎ.భాస్కర్ మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణం కోసం 8 కోట్లు నిధులు మంజూరు
## - ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: చోడవరం నియోజకవర్గం లో పలు గ్రామాల ఇంటర్ కనెక్టివి టీ రోడ్లు నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జీ 8 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ రోడ్ల లు బుచ్చయ్యపేట కెపి అగ్రహారం రోడ్డు నుంచి అయితంపూడి రొడ్డుకు 1.1 కిలోమీటర్లు కు రూ.80 లక్షలు, కే.బి రోడ్డు నుంచి గొన్నవానిపాలెం రోడ్డు 1 కిలోమీటర్ కు రూ.75లక్షలు, మరివలస గొల్లలపాలెం 1.50 కిలోమీటర్ల రోడ్డుకు కోటి పది లక్షలు, ఆర్ ఇ సి రోడ్డు నుంచి గుడివాడ వెళ్లే రోడ్డు 1 కిలోమీటర్ కు 90 లక్షలు, రావికమతం మరిపాక వయ నాగన్నపాలెం రోడ్డు 1.80 కిలోమీటర్లకు కోటి నలభై ఐదు లక్షలు, రావికమతం నుంచి తోటకూరపాలెం రోడ్డు స్పెషల్ రిపేర్ కోసం మూడు కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం సీ.ఎం.ఓ ఆఫీస్ నుంచి జిల్లా కలెక్టర్ కు జీవో పాస్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ... ఈ 8 కోట్ల రూపాయలతో చేపట్టబోతున్న పనులన్నీ రెండు నెలల లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలపడం జరిగినది.

# ఓకే గ్రామానికి చెందిన ఇరువురు యువకులు ఎస్సైలుగా ఎంపిక

## గ్రామంలో పండగ వాతావరణం



రావికమతం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మండలంలో పి. పొన్నవులు గ్రామానికి చెందిన ఇరువురు యువకులకు బుధవారం విడుదలైన తుది ఫలితాల్లో ఎస్సైలుగా ఎంపిక కావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది . అతి సామాన్య రైతు కుటుంబానికి చెందిన పులఖండం నాని, కొరసాల దుర్గాప్రసాద్ లు ఎస్సైలుగా ఎంపికయ్యారు . నాని తండ్రి సామాన్య రైతు తనకున్న కొద్దిపాటి పొలం సేద్యం చేసి ఇరువురు కొడుకులను చదివించారు. రెండోవాడైన నాని ప్రాథమిక విద్య పి. పొన్నవోలు లోను, పదవ తరగతి వరకు మేడివాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లోను , ఇంటర్మీడియట్ కొత్తకోట జూనియర్ కాలేజీ లను పూర్తి చేశారు నర్సీపట్నం రిషి కాలేజీలో డిగ్రీ డీఎస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి ఆపై విశాఖపట్నం ఏయు లో ఎమ్మే సోషియాలజీ చదువుతూ ఎస్సై జాబ్ లక్ష్యంగా తీసుకొని కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్లో కోచింగ్ తీసుకొని మొదటి ప్రయత్నంలోనే ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు ఎస్సైగా సెలెక్ట్ కాకముందు రైల్వే తెలంగాణ పై డిపార్మెంట్లో ఉద్యోగాలు వెతుక్కుంటూ వచ్చినప్పటికీ ఎస్సై ఉద్యోగం పై ఆసక్తితో ఆంధ్రప్రదేశ్ ఎస్సై పరీక్షలకు హాజరయ్యారు.. తండ్రి వరహాల బాబు వ్యవసాయంతో పాటు పొన్నవోలు సెగ్మెంటుకు ఎంపీటీసీగా గతంలో పనిచేశారు. మరొక యువకుడు గ్రామానికి చెందిన కొరసాల దుర్గాప్రసాద్ తండ్రి చిన్నతనంలోనే చనిపోయినప్పటికీ అన్న ప్రభుత్వ ఉద్యోగి కొరసాల అంజి ప్రోత్సాహంతో ఇతడు కూడా వరుసగా పొన్నవోలు ప్రాథమిక పాఠశాల మేడివాడలో హై స్కూల్ కొత్తకోటలో జూనియర్ కళాశాల నర్సీపట్నంలో రిషి కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి ఆపై ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీ చదువుతూ ఎస్సై జాబ్ లక్ష్యంగా కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్లో కోచింగ్ తీసుకొని మొదటి ప్రయత్నం విఫలమైనప్పటికి రెండవసారి పరీక్షల్లో పాల్గొని ఎస్సైగా జాబ్ కొట్టాడు . దుర్గాప్రసాద్ కు ఎస్సై జాబ్ కన్నా ముందు సచివాలయం పోలీస్ కానిస్టేబుల్ జిల్లా కోర్టులో జాబులు వచ్చినప్పటికీ ఎస్సై పోస్ట్ పై మమకారంతో వాటిని వదులుకొని పట్టు వదలని విక్రమార్కుడు లా పోటీ పరీక్షల్లో పాల్గొని రెండవసారి సఫలీకృతం అయ్యాడు యువకులు కూడా ఒకే కుటుంబానికి చెందిన బంధువులు కావడం రైతు కుటుంబానికి చెందిన వారవ్వడం తో గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 5,433 వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

విజయనగరం బ్యూరో, డిసెంబరు 22, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం క్రింద ప్రతీనెలా గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు, వారి ఆరోగ్య పరిరక్షణకు టేక్ హెూం రేషన్‌లో భాగంగా అందిస్తున్న పోషకాహర కిట్ల పంపిణీ జిల్లాలో శుక్రవారం ప్రారంభమయ్యింది. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పంపిణీని ప్రారంభించారు. తొలిరోజు 5,433 మంది గర్భిణులు, బాలింతలకు కిట్లను అందజేశారు. ఒక్కో కిట్‌లో రాగిపిండి రెండు కిలోలు, అటుకులు ఒక కిలో, ఎండు ఖర్జూరం పావుకిలో, బెల్లం పావు కిలో, సెనగ చిక్కీ పావు కిలో అందించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1372 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని 15,076 మంది గర్భిణులు, బాలింతలకు ఈ కిట్లను పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటిరోజు 5,433 మందికి అందజేశారు. అవసరమైన కిట్లన్నీ ఇప్పటికే ఆయా మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు చేరుకున్నాయి. మిగిలిన వాటిని శనివారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

## 67వ ఏస్. జి.ఎఫ్ స్కూల్ గేమ్స్ విజయనగరం
# జిల్లాలో స్టేట్ మీట్ దుప్పాడ బాక్సింగ్ క్లబ్



విజయనగరం టౌన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: అండర్ 14 విభాగంలో విజయనగరంలో జరిగిన( ఎస్ జి ఫ్)స్కూల్ ఎఫ్ 48 - 50కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ విన్అవ్వడం జరిగింది, అలాగే రేపు 23న జరగబోయే నేషనల్ టోర్నమెంట్ ఢిల్లీలో జరగబోయే నేషనల్ టోర్నమెంట్ వెళ్లడం జరుగుతుంది. రాష్ట్ర ఉపాధ్యక్షులు బాక్సింగ్ డోల మన్మధ కుమార్ ,కిల్ ఇండియ బాక్సింగ్ కోచ్ సితారామాంజనేయులు, సీనియర్ బాక్సింగ్ కోచ్ రామకృష్ణ దుప్పాడ బాక్సింగ్ కోచ్ లావేటి మహేష్, క్రీడాకారుడు శశాంక్ నాయుడు అభినందించడం జరిగింది.

# ఒక శాతం సెస్ ను జమ చేయాలి
## సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్



విజయనగరం బ్యూరో, డిసెంబరు 22, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో జరిగే నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల్లో ఒక శాతం సెస్ ను ప్రతి నెలా నిర్మాణ మండలికి అందజేయాలని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం 1996 పై సమీక్షా సమావేశం నిర్వహించారు. సెస్ వసూలుపై సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జేసి మాట్లాడుతూ పలు నిర్మాణ పనులు చేపట్టే ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం కింద ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ భవన, ఇతర నిర్మాణాల మీద వచ్చే ఆదాయంలో ఒక శాతం సెస్ ను మండలికి జమ చేయాలన్నారు. ఒక శాతం సెస్ వసూళ్లపై మండలికి కార్మిక శాఖ ప్రతి నెలా నివేదికను యాన్యువల్ రిటర్నును పంపాలని చెప్పారు. ఒక శాతం సెస్ మండలికి సక్రమంగా జమ చేస్తున్నారా లేదా నివేదికలు పంపుతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ప్రసాద రావు, పరిశ్రమల శాఖ జి.ఎం పాపా రావు డి.పి.ఓ, ఆర్ అండ్ బి ఈ ఈ లు,పలు శాఖలకు చెందిన అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతాజయంతి మహోత్సవాలు
## సీతారాంపురం భజన మండలి ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: మండలంలోని కొంకడవరం పంచాయతీ పరిధి లోని సీతారాంపురం గ్రామంలో శుక్రవారం గీతా జయంతి మహోత్సవాలు శ్రీ ఘనంగా నిర్వహించారు.శ్రీగీతా జయంతి మహోత్సవాల సందర్భం గా శ్రీమద్భగవద్గీత 18 అధ్యా యాలు పారాయణంతోపాటు భజన కార్యక్రమ ములను గులిపల్లి చినతిరుపతి రావు,సూర్యకుమారి దంప తుల ఆధ్వర్యంలో నిర్వ హించారు. రెండురోజులపాటు నిర్వ హిస్తున్న శ్రీ గీతా జయంతి మహోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీ సీతారామ భజన మండలి సభ్యులు బడే త్రినాధరావు తెలిపారు. శనివారం ముగింపు సంద ర్భముగా భగవద్గీత ప్రవచన కార్యక్రమములు జరుగుతా యన్నారు.అదే విధంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

# జనవరి నాటికి ఉత్తరాంధ్రలోని 11,164 గృహాలు సిద్ధం కావాలి

**జిల్లాలో ప్రారంభం కానున్న4,082 టిడ్కో గృహాలు**

**ఏఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన -టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్**



విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాల మేరకు 2024 జనవరి నెలాఖరు నాటికి 1లక్షా 50వేల గృహాలను నిర్మించి లబ్ధిదారులకు అందజేయాల్సి ఉందన్నారు. అందులో భాగంగా ఉత్తరాంధ్రలోని 11,164 టిడ్కో గృహాలు రాబోయే జనవరి నాటికి సిద్ధం కావాలని టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో పూర్తిచేసుకుంటున్న4,082 టిడ్కో గృహాలను జనవరిలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం టిడ్కో సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ ప్రతినిధులతో టిడ్కో గృహ నిర్మాణాలపై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని ఛైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించారని, అందుకు తగిన విధంగా ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించిన ఛైర్మన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాల వ్యవధిలో ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేలా సమిష్ట కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే చాలావరకు టిడ్కో గృహాలు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని కూడా యుద్ధప్రాతిపదికన ఈ నెలాఖరు లేదా రాబోయే జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో నిర్మాణాలు పూర్తిచేసుకోనున్న11,164 టిడ్కో గృహాలను సకల సదుపాయాలతో లబ్ధిదారులకు అందించేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో ప్రారంభం కానున్న ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జివియంసి పరిధిలో 4,082, అనకాపల్లి జిల్లా సత్యనారాయణపురంలోని 2,744 గృహాలు, ఉమ్మడి విజయనగరం జిల్లా సారిపల్లిలోని 352 గృహాలు, సోనియా నగర్ లో 1,088 గృహాలు, సాలూరులో 1,248 గృహాలు, శ్రీకాకుళం జిల్లా పలాసలోని 912 గృహాలు, ఇచ్ఛాపురంలో 192 గృహాలు, ఆమదాలవలసలో 548 గృహాలు వెరశి 11,164 గృహాలకు సంబంధించిన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ఉమ్మడి విజయనగరం, ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి వెస్ట్ గోదావరి, ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 85 వేలు గృహాలు అందిచడం జరిగిందన్నారు. ప్రతి టిడ్కో ప్రోజెక్ట్ ప్రాంతంలో హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి.పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో యూ.సి.డి, మెప్మా, టిడ్కో అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. తొలుత జిల్లాకు విచ్చేసిన టిడ్కో ఛైర్మన్ కు టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు పుష్ప గుచ్ఛాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వర రావు, టిడ్కో సూపరెంటెండింగ్ ఇంజనీర్స్ డి.శ్రీనరసింహమూర్తి, రామిరెడ్డి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ సుధాకర్, జ్యోతి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఉమామహేశ్వరి, ఉమెన్ ఎంపవర్మెంట్ స్పెషలిస్ట్ అశ్విని, మూడు జిల్లాల సి.ఎల్.టి.సి సభ్యులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దాసరి రమేష్



విశాఖపట్నం, డిసెంబర్22, మేజర్‌న్యూస్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ నెల 14 వ తేదీన దాసరి రమేష్ ని క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం విశాఖపట్నం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి, భీమిలి యం ఎల్ ఎ ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్, ఎంపి ఎంవీవీ సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ కే కే రాజులు అభినందించి శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా దాసరి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సంపత్, ఎస్ సి సెల్ జోనల్ ఇంచార్జ్ రాజబాబు, విశాఖ జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు భోని శివశంకర్, విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆళ్ల గణేష్ 10వార్డ్ ఇంచార్జ్ అప్పారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రమేష్ కు అబినందనలు తెలియజేశారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విశాఖ జిల్లా డిప్యూటీ ఛైర్మన్ గా దుగ్గిరాజు



విశాఖపట్నం, డిసెంబర్ 22: హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా డిప్యూటీ ఛైర్మన్ గా గల్లా దుగ్గిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ ఛైర్మన్ ఎస్వీ రమణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన నియామకం పట్ల విశాఖ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఛైర్మన్ పీఎం జవహర్లాల్, రాష్ట్ర మహిళా ఛైర్పర్సన్ బి.భాగ్యలక్ష్మి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగానే నూతనంగా నియమితులైన దుగ్గిరాజు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని, బాధితులకు తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఎంతోమందికి విశేష సేవలు అందజేస్తున్న రాజుకి ఈ పదవి లభించడం పట్ల విశాఖ నగరంలోని పలువురు స్నేహితులు, అభిమానులు, వైద్యులు ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు.

## హిందూపక్షం అఖిల భారతీయ జనసంఘ్ పార్టీ పునఃప్రారభం.

**"దీపం" గుర్తుతో అఖిల భారతీయ జనసంఘ్ పార్టీ..**



విశాఖపట్నం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అరికట్టాలి అని, వినూత్న పద్ధతిలో విశాఖలో భారతీయ జాతీయ పార్టీ అఖిల భారతీయ "జనసంఘ్ పార్టీ" కాబోయే రాజధానిగా ఉన్న విశాఖలో తన సర్వసభ సమావేశం ఏర్పాటు చేశారు. జనసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రం చేస్తున్న తప్పుడు పాలనలో అవకతవకలు, పొరుగు రాష్ట్రలు చేస్తున్న పథకాలను ఆంధ్ర రాష్ట్రములో అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు కాపీ కొట్టే పద్ధతి మారాలి అని "అఖిల భారతీయ జనసంఘ్" ముఖ్య ఉద్దేశం అని పిలుపునిచ్చారు. హిందూపక్షం గా ఉంటూ హిందూ ధర్మన్ని, సనాతన ధర్మలను అనుసరిస్తూ ప్రజల సమస్యలు వైపు నుంచి ప్రశ్నించే గొంతుగా పార్టీ పని చేస్తుంది అని తెలిపారు. "దేశం కోసం – జనం కోసం" అనే నినాదంతో జన సంఘ్ పూర్తి కార్యాచరణ ఉంటుందని, రాష్ట్రంలో 175 స్థానాల నుంచి పోటీకి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు ఉచిత పథకాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రన్ని అభివృద్ధి చేసే విధానంలో ప్రభుత్వం పూర్తిగా విలమైందన్నారు. అఖిల భారతీయ జనసంఘ్ పార్టీ అనేది పూర్తిగా ప్రజల పక్షాన, సమాజ అభవృద్ధి కోసం పని చేసే పార్టీ అని ప్రజలు ఆశీర్వదించి, తమకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ కె. రమణారెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాబు రాజేంద్రప్రసాద్, పి. యాదగిరి, సుందర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన వియత్నాం ఫారిన్ డెలిగేట్స్ టీం



ఆనందపురం,డిసెంబర్ 22 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం లోని వేములవలస గ్రామంలో రైతు భరోసా కేంద్రమునకు వియత్నాం నుండి ఫారిన్ డెలిగేట్స్ రైతు భరోసా కేంద్రం సేవలు తెలుసుకొనుటకు శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్శన లో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న వివిధ సేవలు గురించి డేలిగేట్స్ తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషనర్ కార్యాలయం , అమరావతి కార్యాలయం నుండి విచ్చేసిన వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీధర్ , వ్యవసాయ ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు , జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి మన్మధ రావు , పసు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు కరుణాకర్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రకృతి వ్యవసాయం ఏ.మోహన్ రావు , సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్ , జిల్లా వనరుల కేంద్రం సి హెచ్ సుబ్రమణ్యం , మండల వ్యవసాయ అధికారులు. సి.హెచ్ సంధ్య రత్న ప్రభ , బి.శివ కోమలి ఏం.వి.ఎస్.చలం , వేములవలస గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అహ్మద్ గౌస్ , మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరాడ రాంబాబు , యంత్ర సేవ కేంద్రం రైతులు ,తదితర వి.ఏ.ఏ.లు , వి. హెచ్. ఏ. లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత చిరు ధాన్యాలు ఉపయగాల ప్రదర్శన , పొలంబడి నమూనా లను ప్రదర్శించడం జరిగింది.

## జంగాల కాలనీకి బోర్ వెల్ సహాయం చేసిన సర్పంచ్ లక్ష్మి



అనందపురం డిసెంబర్22. మేజర్ న్యూస్:మండలంలో అనందపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బుడగ బెడ జంగాల కాలనీలో పంచాయతీ నిధుల తో 35వేలు విలువైన బోర్ సామాగ్రిని సర్పంచ్ చందక లక్ష్మి చేతుల మీదుగా అందించారు. కాలనీలో నీటి సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్కు జంగాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సౌకర్యార్థమై రోడ్డు విస్తరణ పనులు



విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 5వ జోన్ పరిధిలోగల మాధవధార మెయిన్ రోడ్డు నుండి అక్కయ్యపాలెం, నరసింహనగర్ రైతుబజార్ వరకు రోడ్డు విస్తరణ పనులు నేపథ్యంలో 5వ జోన్ పరిధిలోగల మ్యారేట్ హొటల్ జంక్షన్ నుండి విద్యుత్తు సబ్ స్టేషన్ వరకు ఉన్న 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు కొంత ఇబ్బందులు కలిగించినప్పటికీ ప్రజల సౌకర్యార్థమై ఈ విస్తరణ పనులు చేపట్టామని, 5వ జోన్ టౌన్ ప్లానింగు అధికారుల ఆధ్వర్యంలో విస్తరణ పనులు సాగుతున్నాయని కమిషనర్ తెలిపారు.ఈ విషయంపై స్థానికులు అభ్యంతరం తెలిపినప్పటికీ వారందరికీ నచ్చచెప్పి విస్తరణ పనులు ప్రజా సౌకర్యార్థమై చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు విస్తరణలో 22 భవనాలు ఉండగా వీటిలో ముగ్గురు కోర్టును ఆశ్రయించడంతో వారికి ఇన్ జంక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ వారితో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని త్వరలో ఆ భవనాలను కూడా తొలగింపు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఈస్ట్ పార్క్ నుండి మాధవధార జంక్షన్ వరకు 60 అడుగుల రహదారి విస్తరణకు 32 భవనాలు ఉన్నాయని ఈ రోడ్లో ఒక భవనం మినహా అందరికీ నష్ట పరిహారం చెక్కులు ఇప్పటికే సిద్ధమయ్యాయని కమిషనర్ తెలిపారు.

## పాఠశాలలో స్వచ్ఛ ప్రమాన్ కార్యక్రమాలు నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్: స్వచ్ఛ విశాఖే లక్ష్యంగా ఎకో వైజాగ్ కార్యక్రమం నిర్వహణ నేపథ్యంలో జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు పరిశుభ్రత, పారిశుద్ధ్యం, క్లీన్ టాయిలెట్స్ అనే అంశాలపై జివిఎంసి మరియు రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ "స్వచ్ఛ ప్రమాన్" పేరిట అవగాహన కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు తెలిపారు. శుక్రవారం ఆయన విశాఖ వ్యాలీ స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం పరిశుభ్రత, క్లీన్ టాయిలెట్స్ అనే అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు శుక్రవారం ఒక్కరోజులోనే నగరంలో గల 800 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యను అభ్యసిస్తున్న 2,50,000 మంది విద్యార్థినీ, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు "స్వచ్ఛ ప్రమాన్" పేరిట లేఖలను రాసి వారిలో పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛభారతే ధ్యేయంగా జాతీయస్థాయిలో జరుగుతున్న "క్లీన్ టాయిలెట్స్ క్యాంపైన్" పైన మరియు "ఎకో వైజాగ్ క్యాంపియన్" పైన (ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో ప్లాస్టిక్, ఎకో పొల్యూషన్ అంశాలపై) పూర్తిగా



విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు పరిశుభ్రత, పారిశుద్ధ్యం, క్లీన్ టాయిలెట్స్ పై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ ప్రమాన్ కార్యక్రమం నిర్వహించడం వలన నగరం పూర్తిగా పరిశుభ్రత చెంది స్వచ్ఛ సర్వేక్షణ పోటీలలో విశాఖ నగరం ఉత్తమ స్థానం సాధించడమే కాకుండా ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ "స్వచ్ఛ ప్రమాన్" కార్యక్రమంలో నగరంలో గల పలు పాఠశాలలోని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథం, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, పలు వార్డులో గల పాఠశాలలో స్థానిక కార్పొరేటర్లు ఈ "స్వచ్ఛ ప్రమాన్" కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఘనంగా భారతి స్కూల్‌లో తులసి పూజ



ఆరిలోవ, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :ఆరిలోవ సెక్టర్ –2 లో గల భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం శ్రీ యోగ యోగ వేదాంత సేవాసమితి విశాఖపట్నం ఆశారాం బాపు ఆధ్వర్యంలో తులసి పూజ గీతా జయంతి నిర్వహించారు . ఈ సందర్భంగా గురువు శిష్యులు కుశ్వత్ కుమార్ అపర్ణ సాదిగా సోదరి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయమైన తులసిని పూజించుటవలన, తులసి మాల ధరించటం వలన తులసి ఆకులు ఔషధముగా తినటం వలన జ్ఞాపకశక్తిని పెంపొందించుటకు వివిధ రకములైన రోగనివారణ, బుద్ధి మాంద్యము ఉపయోగపడే విధానం పిల్లలకు వివరించారు. గీతా జయంతి సందర్భంగా అనగా పరమాత్మ కృష్ణుడు అర్జునుడికి గీతను బోధించి రోజుగా తెలియజేసి విద్యార్థులందరూ చదివి భక్తి శక్తి పెంపొందించే కొనవలసినదిగా పిల్లల కు మాటల ద్వారా పాటల ద్వారా శిష్యులందరూ వివరించి ప్రతిరోజు దీనిని అనుసరించవలసినదిగా తెలిపారు. అనంతరం తులసి ప్రాముఖ్యతను వివరించి, ఈ నిర్వహణకు సహకరించిన ఎం.వి.రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మాలతాంబ విద్యానికేతన్ లో వేడుకలు

మధురవాడ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ :ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత విజ్ఞాన ప్రదర్శనను మాలతాంబ విద్యానికేతన్ విద్యార్థులు వైవిధ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్2 కమిషనర్ కనక మహాలక్ష్మి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే గణితం పై అవగాహన వలన చిన్నారుల మేధస్సుకు పదును పెట్టవచ్చని అన్నారు. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్(ఎస్.ఎల్.సి.)గణిత విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వినూత్న నమూనాలను తయారు చేసి విద్యార్థులు ప్రదర్శించారు. ముఖ్యంగా మాక్ పార్లమెంట్, మాక్ ఎలక్షన్, కలకత్తా, ఢిల్లీ టూరిజం మరియు కల్చర్ ఈప్రదర్శనలో అందరినీ బాగా అలరించింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీవీఎంసీ జోన్–2 కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, రిటైర్డ్ అడిషనల్ ఎస్.పి. టి.ఎస్.ఆర్. ప్రసాద్,ఎన్.ఐ.ఎఫ్ ఎస్. విద్యాసంస్థల అధినేత పాఠశాల ఛైర్మన్ సునీల్ మహంతి, జిల్లా బాస్కెట్–బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి హనుమంతరావు, జి.గోపాల్విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. వారు తయారు చేసిన నమూనాలను ప్రదర్శిస్తూ అవి ఏ విధంగా పనిచేస్తాయని విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల వ్యూహాత్మకతకు విద్యార్థి దశ నుండే బీజం వెయ్యాలని, విద్యార్థుల మేధాశక్తికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 22డిసెంబర్



1887లో జన్మించారని, ఆయన జయంతి ని గణిత దినోత్సవంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఆయన చిన్ననాటి నుండే గణితం పట్ల అవగాహన ఏర్పరుచుకున్నారని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుండి చేసిన కృషి వల్లే ప్రపంచం గర్వంచ దగ్గ గణితశాస్త్రవేత్తగా కొనియాడబడ్డారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.ఆదిమూర్తి, వైస్- ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి,గణితం అధ్యాపకులు శ్రావణి, సహిన, సూర్యనారాయణ పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ప్రధాని మోదీ - నరసింగరావు

గాజువాక, డిసెంబర్ 22 మేజర్ న్యూస్:నడుపూరు గాంధీ పార్కు దగ్గర మైదానంలో ప్రదాని మోది వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జోనల్ కమీషనర్ సింహాచలం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వం తరపున నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడు కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హతగల ప్రతిఒక్కరికి అందే విదంగా చేయడానికి వికసిత భారత్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రధాని మోది పేదల పక్షపాతని అన్నారు. విశాఖలో దువ్వాడ రైల్వే స్టేషన్ ఆదునీకరణకి ఇరవై ఆరు కోట్లు, సింహాచలం రైల్వే స్టేషన్ కి పది కోట్లు కేటాయించారని అన్నారు. పద్దెనిమిది రకాల చేతివృత్తి కళాకారులకు పియం విశ్వకర్మ పథకం ద్వారా ఎటువంటి హామీ లేకుండా ఋణాలు అందజేస్తున్నారని అన్నారు. పోస్టాఫీసుల్లో తక్కువ ప్రీమియంతో పదిలక్షల రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించారని అన్నారు. ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య బీమా



కార్డులను లబ్దదారులకు అందజేసారు. ముద్ర లోన్ తీసుకొని సొంతంగా వ్యాపారం చేసుకుంటూ మరికొంతమందికి ఉపాది కల్పించామని పలువురు మహిళలు ప్రదాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హేమలత, నాయకులు సియ్యాద్రి అప్పలరాజు, జిలకర్ర.భువనేశ్వరి,కోకన్వీనర్ సోంబాబు ,నాగేశ్వరరావు,రోహిణి,పద్మ,గూటూరు శంకరరావు,ఉమామహేశ్వరరావు, రాజశేఖర్,బొండా అచ్చిబాబు, సత్యనారాయణ,, జివియంసి ఎపిడి రాము,సూర్యనారాయణ,మంత్రి.మోహనరావు పట్నాయక్ బారీగ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరకచెట్టు పాలమాంబ ఆలయంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన.



విశాఖపట్నం, డిసెంబర్22. పెదవాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శ్రీ అమ్మవారి కళ్యాణ మండపం వైపు ఉన్న మార్గాన్ని వెడల్పు చేసి ఆర్చి నిర్మించేందుకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు యంపాడ రాజేశ్వరరెడ్డి, ప్రసాదరెడ్డి దేవస్థానం ఛైర్మన్ పిడింట్ల శంకర రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు. మాధు.మంగరాజు.నీలాపు.నైటమ్మ నందూరి.కృష్ణమోహన్ గొంప. సంతోష్ కుమార్ మరడ.నాగమణి, మారెడ్ల.సత్యవెంకటరమణమ్మ బిడుమూరి.భారతి మరియు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఆలయ ఈవో కె.గాయత్రి మాట్లాడుతూ పెదవాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ ఆదాయం పెంపుతో పాటు పోలమాంబ ఆలయ ప్రతిష్టను మరింతగా ఇనుమడింప జేస్తున్నట్లు వివరించారు.ఆలయ అభివృద్ధికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా దాతలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

## జీవీఎంసీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మేయర్, కమిషనర్**



విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో శుక్రవారం ఘనంగా సూపరింటెండెంట్ హెన్న నేతృత్వంలో అధికారులు, ఉద్యోగులతో కలసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జివిఎంసి ప్రదాన కార్యాలయం సమావేశహాలులో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, కమిషనర్ డాక్టర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు తదితరులు హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలలో నగర మేయర్ మాట్లాడుతూ మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం అనేవి బైబుల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని, ఈ క్రిస్మస్ పండుగ అందరిలోను వేలుగులు నింపాలని ఆమె తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులే అధికంగా ఉన్నారని, పేదలకు సాయం చేస్తూ మన సమాజానికి కూడా అందరూ స్ఫూర్తివంతంగా నిలబడాలని, నగర అభివృద్ధికి కలిసిమెలసి స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆమె కోరారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సీఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంలు తెలియజేశారు. అధిఖ సంఖ్యలో ఉద్యోగులు హాజరై జి వి ఏం సి నందు ఈ వేడుకలు జరుపుకోవడం నాకు చాలా ఆనందంగా వుందని అన్నారు. క్రిస్మస్ ఫెస్టివల్ అనేది అందరికీ సాయపడడమేనని అని అభివర్ణించారు. డిసెంబర్ మాసం అంటేనే క్రిస్మస్ పండుగకు సంకేతమని తెలిపారు. మనం చేసే మంచి ఎంత మందికి ఉపయోగపడుతుందన్నదే ఈ పండగ సారాంశం అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే శత్రువుల్ని కూడా ప్రేమించండి అని యేసు ప్రభువు చెప్పిన వాఖ్యల్ని గుర్తు చేశారు.ఈ వేడుకలకు జీవీఎంసీలోని ఉద్యోగులు హాజరై కేక్ కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. తొలుత యేసును పూజిస్తూ ప్రార్ధనలు చేశారు. పలువురు ఉద్యోగులు ఏసుక్రీస్తు వారి స్తోత్రములు, సూక్తులను చదివి వినిపించారు. జఫనియ శాస్త్రి ఫాదర్ గా వ్యవహరించి ఏసుక్రీస్తు బోధనలు, సువార్తలను అందరికీ బోధించి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్సు అడ్వైసర్ మల్లికాంబ, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులలో రామానుజన్ ఒకరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీధర్ పట్నాయక్ కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులంతా శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.అండ్ హెచ్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి ఉదయభాస్కర్ మరియు గణిత విభాగ అధ్యాపకులు, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.